# భారతీయ జనతా పార్టీ

(సెంట్రల్ ఆఫీస్)

11, అశోక్ రోడ్, న్యూ ఢిల్లీ – 110001

టెలిఫోన్ నెంబర్: 011-230705700; ఫాక్స్ : 011-23005787

ఏప్రెల్ 2, 2013

## బీజేపి జాతీయ సంవాద్ధాత శ్రీమతి నిర్మలా సీతారామన్ గారు విడుదలచేసిన పత్రికా ప్రకటన

పార్లమెంటరీ కమిటీల కార్యక్రమాలను కాంగ్రెస్ పార్టీ ఏకధాటిగా, వరుసగా నిరోదిస్తున్న తీరును బీజేపి గర్హిస్తున్నది. ఇదివరకు పబ్లిక్ అకౌంట్స్ కమిటీ (పి.ఎ.సి.) ని దాని బాధ్యతలను నిర్వర్తించకుండా అవరోధాలు కలిపించారు.

కాంగ్రెస్ పార్టీ 2జి కుంబకోణం విషయంలో జాయింటు పార్లమెంటరీ కమిటీని (జే.పి.సి.) నియమించడానికి ఎంత ప్రతికూలించిందో దేశప్రజలు కండ్లారా చూసారు. యు.పి.ఎ. ప్రభుత్వం యొక్క మంత్రులెందరో ముందుకు వచ్చి కోర్టులు దానిలోని అవకతవకలను పరిశీలిస్తూ ఉన్నాయనీ, అందువలన జే.పి.సి. అవసరం లేదని వాదించారు. ఆ ప్రక్రియలో ఒక పూర్తి సమావేశాలను (2011 శీతాకాల సమావేశాలను) కోల్పోయాము.

యు.పి.ఎ. ప్రభుత్వం కేటాయించిన 122 స్పెక్ట్రం లైసెన్సులను సుప్రీం కోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే.

ప్రజా వత్తిడి, ఆ కుంబకోణం యొక్క భారీ ప్రమాణం, రెండూ కలిపి ప్రభుత్వం ఒప్పకోని, జే.పి.సి. ని నియమించెట్టు చేసాయి. కానీ జే.పి.సి. కి కలిగిన అవరోదాలే పత్రికల్లో ఎక్కువగా చోటు చేసుకొన్నాయి గానీ కుంబకోణంపై దాని పరిశీలనలో ప్రగతి ఏమాత్రం కాదు.

బీజేపి సభ్యులు మాత్రం పదేపదే జే.పి.సి. యొక్క పనితీరును ప్రస్నిస్తూ వచ్చారు.

అంతేగాక, కుంబకోణంలో నిందితుడైన మునుపటి మంత్రి ఎ. రాజా తనను ఆ కమిటీ ముందు హాజరు అయ్యే అవకాశం కల్పించాలని పదేపదే అడిగారు. కానీ జే.పి.సి. అధ్యక్షులు ఏకపక్షంగా దానిని తిరస్కరించారు. పార్లమెంటరీ కమిటీలు ఒక ఒప్పందం ప్రకారం జరుగుతాయి.

అటువంటి కమిటీల ముందు మంత్రులు హాజరు కావడం భారత ప్రజాస్వామ్యానికి క్రొత్తేమీ కాదు. 1992లో డాక్టర్ మన్మోహన్ సింగ్ జే.పి.సి. ముందు హాజరయ్యారు, అదేవిధంగా బీజేపి యొక్క శ్రీ యశ్వంత్ సిన్హా గారు కూడా హాజరయ్యారు.

బురారిలో 2011లో జరిగిన ఎ.ఐ.సి.సి. విస్తృత సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని తాను పి.ఎ.సి. ముందు హాజరుకావడానికి సిద్ధమే అని చెప్పారు. కానీ పి.ఎ.సి. కి ప్రధానిని పిలిచే అధికారం లేదని అందరికీ తెలుసు.

అయితే, ఏ విషయం మీదైనా జే.పి.సి. ని ఏర్పాటు చేసేది ఎందుకంటే పాలకులపై, ముఖ్యంగా రాజకీయ పాలకులు తమ బాధ్యతను నిర్వర్తించెట్టు చేయడంకొరకే.

ఎ. రాజా జే.పి.సి. ముందు హాజరు అవకాశం కోసం కోరుతే దానిని తిరస్కరించారు. కేటాయింపుల విషయంలో రాజా తాను ఆర్థిక మంత్రితో కలిసి చేసిన అన్నీ నిర్ణయాలూ ప్రధాన మంత్రి అనుమతితోనే జరిగాయని పదేపదే చెప్పారు. అంతేగాక, భారత అట్టార్నీ జెనరల్ శ్రీ వహన్వతి తాను 2జి చిట్టాను అనుమతించిన తరువాత ఎ. రాజా కొన్ని పదాలను చేర్చారని చెప్పడం మరెన్నో ప్రశ్నలకు దారితీసింది.

ఈ అంశాలనన్నింటినీ దృష్టిలో ఉంచుకొని గతంలో ఆర్థిక, విదేశాంగ శాఖా మంత్రిగా వ్యవహరించిన, జే.పి.సి. లో బీజేపి తరపున సభ్యులుగా వ్యవహరిస్తున్న శ్రీ యశ్వంత్ సిన్హా గారు, చాలాసార్లు జే.పి.సి. అధ్యక్షునికి వ్రాసిన ఉత్తరాలకు జవాబు రానందున, ప్రధాన మంత్రికి, స్పీకరుకి వ్రాయాలని నిర్ణయించారు.

ప్రధాన మంత్రి, ఆ సమయంలోను, మరియు ఇప్పుడు ఆర్థిక మంత్రిగా వ్యవహరిస్తున్న వ్యక్తి జే.పి.సి. ముందు హాజరు కావాలని బీజేపి డిమాండు చేస్తున్నది. ఎ. రాజాను కూడా ఆయన కోరిక మేరకు జే.పి.సి. ముందు హాజరు అయ్యే అవకాశాన్ని కల్పించాలి.

జే.పి.సి. ఈ విషయంలో పరిశోధనను నిర్భయముగాను, న్యాయంగాను, పూర్తిగాను చేపట్టాలి.

**(ఒ.పి. కోహ్లి)**

కేంద్ర కార్యాలయ అధికారి